# బైబిలు తెరచుటకు ఉపయోగపడే తాళపుచెవులు

## పాఠము-1




**బైబిలులోని అత్యున్నతమైన సత్యములు**

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

# బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము - 1

## బైబిలు తెరచుటకు ఉపయోగపడే తాళపుచెవులు

**ముఖ్య గమనిక: ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబులు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.**

క్రీస్తులో ప్రియమైన సహోదరీ సహోదరలారా!


నేడు మనము పవిత్ర గ్రంథములలో **బైబిల్** గూర్చియు మరియు దానిని చదివి అర్థము చేసుకొనే క్రమ పద్ధతిని గూర్చియు పాఠము ధ్యానించెదము.


**అందరు** వెంటనే అంగీకరించినట్లుగా, బైబిలును అర్థం చేసుకోవడనికి అది ఒక సామాన్యమైన పుస్తకం **కాదు!**

నిజంగా, **బైబిల్** ను పూర్తిగా చదివి అర్థము చేసుకొన్నాము అని ఎవరూ చెప్పలేరు!

మనమిప్పుడు,
"**బైబిల్**" అనే పదానికి అర్థమేమి?

అనే ప్రశ్న ద్వారా మన పాఠమును ఆరంభిచెదము.







ఇది **"బిబ్లోస్"** అనే **గ్రీకు** మాట నుండి తర్జుమా చేయబడినది అంటే **పుస్తకము** అని అర్థము.

**అలాగైతే, అది ఎవరి పుస్తకము? - అది దేవుని పుస్తకము.**

**చాలా తేలికైనది. శక్తివంతముగా నున్నది!**

**ఔను! దేవుడు తన వాక్యముల ద్వారా సర్వలోక ప్రజలకోసం ఒక గ్రంథమును వ్రాసి ఇచ్చియున్నాడు.**

ఈ లోకము అనేక మతముల యందు, అనేక దేవతల ద్వారా ఎనో వేద గ్రంథములు పొందియున్నది, ఉదాహారణకు, హిందూవుల మత గ్రంథము వేదములుగా చెప్పబడుచున్నది.




**అవి: రుగ్వేదము, యజుర్వేదం, సామవేదం మరియు అధర్వణ వేదములు**


అయితే భారత భాషలలో **"బైబిల్"** గ్రంథమును మత్రము **"సత్యవేదముగా"** పిలుస్తారు.

ఇప్పుడు మనము బైబిల్ ను తెరచుటకు ఉపయోగపడే తాళపుచెవులను పాఠము గూర్చి ధ్యానించుటకు ముందు, బైబిల్ సంభధించి కొన్ని వాస్తవాలను మరియు దాని మిశ్రమ వివరాలను అధ్యయనం చేద్దాం.

**పరిశుద్ధ గ్రంథము రెండు భాగములుగా ఉన్నవి -**



| **యేసు ముందు(క్రీ.పూ)** | **యేసుకు తర్వాత(క్రీ. శ)** |
|---|---|
| **పాత నిబంధన** | **క్రొత్త నిబంధన** |
| **39** | **27** |
| **పుస్తకములు** | **పుస్తకములు** |




మొత్తముగా 66 పుస్తకములు బైబిల్ నందున్నవి.

## పుస్తకల పుస్తకము(A Book of Books)!

**క్రైస్తవులలో కొందరు రోమన్ క్యాథలిక్ మిత్రులు బైబిల్ నందు 66 కంటే ఎక్కువ పుస్తకములున్నవని నముచున్నారు.**

ఇచ్చట ఎవరు చెప్పుట సరి అని తర్కించుటకు బదులుగా దేవుని మాటలలో వీటికేదైనా జవ్వాబున్నదా? చూడటానికి ప్రయత్నిద్దాం.
ఇందులకు రుజువుగా లేవీయకాండము 24:5-7 వాక్యములలో కలదు.

ఇచ్చట ప్రత్యక్షగుడారమున పరిశుద్ధ స్థలములో ఉన్న సముఖపు రొట్టెలు ఒక్కొక్క వరుసలో ఆరేసి చొప్పున, రెండు వరుసలుగా పేర్చబడియుండును. ఇది దేవుడివ్వనున్న ఆత్మీయాహారమగు 66 పుస్తకములకు సుచనగా వున్నది.




ఇది దేవుడివ్వనున్న ఆత్మీయాహారమగు 66 పుస్తకములకు సుచనగా వున్నది.

( బైబిల్ గ్రంథములో, “రొట్టె” అను పదాన్ని దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాటను సూచించుటకై ఉపయోగించబడియున్నది, తద్వారా అది ఆహారాన్ని సూచిస్తున్నది. యిర్మీయా 15:16, ద్వితీ. 8:3 )

పాత నిబంధనలో మోషే వ్రాసిన మొదటి ఐదు పుస్తకములను **పెంటాటక్** అని పిలుస్తారు.



**దీనినే యూదులు “తోరా” అని కూడా పిలిచేవారు.**

ఇది వారికి దేవుని వలన ఇవ్వబడ్డ అతి **పరిశుద్ధ శాసనములు(ధర్మశాస్త్రము)గా** భావించుచున్నారు.

**బైబిల్ గ్రంథమును వ్రాయడానికి 1700 సం//లు అయినది.**

- పాత నిబంధన వ్రాయుటకు 1600 సం//లు అయినది.
- క్రొత్త నిబంధన వ్రాయుటకు 100 సం//లు పట్టినది.

లోకమందు వ్రాయబడిన మరి ఏ పుస్తకమును ఇంతటి కాలవ్యవధిలో వ్రాయబడినట్లు చరిత్ర లేదు.

**బైబిల్ నందు వ్రాయబడిన పుస్తకములలో మొదటి పుస్తకమేదో తెలుసా?**

**యోబు గ్రంథమే!**

ఇది మొదటిగా వ్రాయబడినది. **ప్రకటన గ్రంథము చివరిగా క్రీ.శ. 96వ సంవత్సరమున వ్రాయబడినది.**



దేవుడు తన వాక్యములను వ్రాయడానికి విభిన్న, వ్యత్యాసమైన నేపథ్యముగల **40 గ్రంథకర్తలను** సాధనంగా వాడుకొన్నాడు.

ఉదాహరణకు –



**లూకా** ఒక వైద్యుడు
(కొలొస్సీ 4:14)



**పౌలు** ఒక
పరిసయ్యుడు
(అపొ.కా 23:6)



**మత్తయి** ఒక సుంకరి
(లూకా 5:27,28)

**ఆమోసు** ఒక పసువుల కాపరి
(ఆమోసు 7:14)



**మోషే** మంచి
ప్రావీణ్యుడు, ఐగుప్తులో
మరుసటి ఫరోగా శిక్షణ
పొందినవాడు
(నిర్గమ 2:10)





దావీదు గొర్రెల కాపరిగా వుండి,
రాజుగా పరిపాలన చేసెను
**(1 సమూయేలు 16:19)**



సొలొమోను ఒక రాజు
**(1 రాజులు 2:12)**

పేతురు, యోహా. నులు..మొ// జాలరులు
**(మత్తయి 4:18-21)**



అంతేకాక, విభిన్నమైన వారు వ్రాసినా ఎలాంటి భేదము లేకుండా బైబిల్ అభిప్రాయములు ఏక భావములే కలిగియుండుట ఆశ్చర్యమును, సమ్మశక్యము కాని సత్యములునై యున్నవి.

**వీటన్నిటి ద్వారా మనము బైబిల్ నిజముగా దేవుడు మనుష్యులను సాధనముగా వాడుకొని వ్రాసిన గ్రంథముగా మనము అర్థము చేసుకొనుచున్నాము.**

ఈ విషయాన్నే క్రింద ఇవ్వబడిన వాక్యములను చదివి రూఢి చేసుకొనవచ్చును.

**హెబ్రీ. 1:1-2, 2 తిమో. 3:16**

**"పూర్వకాలమందు నానా సమయములలోను నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను, ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను."**

**"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనమును ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది."**

అంతేకాక లోకమందున్న ఇతర పుస్తకముల కన్నా బైబిల్ గ్రంథము అనేకులచే మరి ఇంకా చెప్పాలంటే క్రైస్తవులు కాని గొప్ప నాయకులైన మహాత్మ గాంధి, జవహర్ లాల్ నెహ్రూ, దలైలామా వంటి వారు చదివిన గ్రంథమే ఈ బైబిల్.

## నమ్మగలిగితే నమ్మండి !

నిజము చెప్పాలంటే, భారతదేశమునకు స్వాతంత్ర్యమే బైబిల్ ద్వారానే లభించినది.

ఎలా గనగా, **"భారతదేశమునకు జాతిపిత"** అని పిలవబడే **మహాత్మ గాంధి** గారు బైబిల్ ద్వారా ఆకర్శింపబడెను!

ఆయన మత్తయి 5:39 వాక్యము ద్వారా తాకబడెను.

**మత్తయి 5:39**

**"నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడిచెంపమీద కొట్టువాని వైపునకు ఎడమ చెంప కూడా త్రిప్పుము."**

తర్వాత కాలమున భారతదేశ స్వాతంత్ర్యమునకు కారకమైన **"అహింస ఉద్యమునకు సిద్ధాంతముగా"** ఈ వాక్యమే ఆధారంగా పిలువబడెను. నేటికిని, ఈ వాక్యమును భారతదేశ పార్లమెంటులో/చట్టసభలో చూడగలము.

కాని చాలామంది ఇది బైబిల్ వాక్యముగా తెలుసుకొనక, మహాత్మ గాంధి పలికిన మాటలుగానే తలంచుచున్నారు.

క్రీ.శ, 1454 సం// ముద్రణాయంత్రము కనిపెట్టబడిన తరువాత ముద్రించిన మొదటి పేజి (పుస్తకము) బైబిల్ నుండి తిసుకొనబడినది, నేటి వరకు అధికముగా ముద్రింపబడిన పుస్తకము మన బైబిల్ గ్రంథమే.






నేడు 2000 కంటే ఎక్కువ ప్రపంచ భాషలలో ముద్రింపబడియున్నది.

బైబిలు గ్రంథమునకు ఇన్ని ప్రత్యేకతలుండినను -

బైబిలులో వాడబడిన భాషా సరళిని బట్టి, చాలామంది సరియైన రీతిలో అవగాహన చేసుకొనలేకపోతున్నారు.

ఔను! బబిల్ దేవుని నుండి మనుష్యుడు పొందుకొన్న ఆత్మీయాహారము.

దీనిని గూర్చి చదివెదము -

## మత్తయి 4:4 ద్వితి.కాండము 8:3 యిర్మీయా 15:16

"అందుకాయన...మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును అని వ్రాయబడియున్నదనెను."

"...ఆహారము వలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతి మాట వలన బ్రదుకుదుర...."

"నీ మాటలు నాకు దొరకగా నేను వాటిని భుజించితిని...నీ మాటలు నాకు సంతోషమును నా హృదయమునకు ఆనందమును కలుగజేయుచున్నది."

సహజమైన ఆహారము రకరకాలుగా, ఎదుగుదల అనుగుణముగా ఉన్నట్టే ఆత్మీయాహారము కూడా **రకరకాలుగా ఎదుగుదలకు అనుగుణంగా వున్నది.**

**ఇది ఎలా అని మీరడగవచ్చు? వాటికి సమాధానము ఇదిగో చదువుదాం.**

## హెబ్రీయులకు 5:12-14

"కాలమును బట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసినవారై యుండగా, దేవోక్తులలో మొదటి మూలపాఠములను ఒకడు మీకు మరల భోధింపవలసి వచ్చెను. మీరు పాలు త్రాగవలసినవారే గాని బలమైన ఆహారము తినగలవారు కారు. మరియు పాలు త్రాగు ప్రతివాడును శిశువే గనుక నీతి వాక్య విషయములలో అనుభవములేనివాడై యున్నాడు. వయస్సు (పరిపూర్ణము) వచ్చినవారు అభ్యాసముచేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు గనుక బలమైన ఆహారము వారికే తగును."

ఔను, అపోస్తులుడైన పౌలు ఆత్మీయాహారములో వున్న వ్యత్యాసములను బహుస్పష్టముగా **పాల ఆహారము** మరియు **బలమైన ఆహారము** అని ఉదాహరించి చెప్పుచున్నాడు.



**శిశువులు** ఎలాగు **పాల ఆహారమును తిని** తర్వాత బలమైన ఆహారమునకు వెళ్ళెదరో ఆలాగే ఆత్మీయ జీవితములో కూడా **ఎదుగుదల** ఆవశ్యము.

అయితే పౌలు చెప్పు రీతిగా చాలామంది ఆ **ఎదుగుదల లేని స్థితిలోనే** కనబడుచున్నారు.



"కాలమును బట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసినవారుగా యుండగా, దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు మీకు మరలా బోధించవలసివచ్చెను."

## ఇక్కడ పాల ఆహారము అంటే అర్థమేమి?

ఈ ప్రశ్నకు సమాధానమును క్రింది వాక్యముల ద్వారా తెలుసుకొందాం-

**హెబ్రీయులకు. 6:1-3**

"కాబట్టి నిర్జీవ క్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు, దేవుని యందలి విశ్వాసమును బాప్తిస్మములను గూర్చిన బోధయు, హస్త నిక్షేపణమును, మృతుల పునరుత్థానమును, నిత్యమైన తీర్పును అను పునాది మరలా వేయక, క్రీస్తును గూర్చిన మూలోపదేశము మాని, సంపూర్ణులమగుటకు సాగిపోదము. దేవుడు సెలవిచ్చిన యెడల మనమాలాగు చేయుదము."

**ఔను, అన్ని రకముల మూలోపదేశములగు దేవుని మాటలు పాల ఆహారమే.**


ఆపోస్తలుడైన పేతురు వ్రాయుచున్నాడు.

**1 పేతురు 2:2,3**

"క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము ఆ పాలను ఆపేక్షించుడి."

**ఔను! ప్రకృతి సిద్ధమైన ఎదుగుదల వలే ఆత్మీయ ఎదుగుదల కూడా పాలాహారము ద్వారానే ఆరంభించ వలెను.**

సరి, ఇప్పుడు బైబిలును ఎలా చదవాలి అనే ముఖ్యమైన ప్రశ్నకు వస్తాము. ఇది అర్థము చేసుకొనుటకు కష్టముగాను మూయబడిన పుస్తకముగాను ఉన్నది.





అలాగైతే వాటిని తెరచుటకు తాళపుచెవులు ఖచ్చితంగా వుండాలి కాదా!

**బైబిలును తెరచుటకు ఉపయోగపడే తాళపు చెవులు ఏవి?**

ఔను! దేవుని కృప వలన మనము ఈ దినమున బైబిలును తెరచుటకు సహాయపడే **మూడు బంగారు తాళపు చెవులను** గూర్చి చూడనున్నాము.

ఇక్కడ **"బంగారు"** అంటే ఈ **"తాళపు చెవులు" దేవుని నుండే** పొందబడుచున్నదనుటకు సూచనగా వున్నది.

మనము మొదటి బంగారు తాళపుచెవి ద్వారా ఆరంభిస్తాము.



# బంగారు తాళపుచెవి-1

**యెషయా 28:10**

**"ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ, ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ సూత్రము వెంబడి సూత్రము కొంత ఇచ్చట కొంత అచ్చట చెప్పుచున్నాడని వారనుకొందురు."**

**ఈ వాక్యము యొక్క భావమేమిటో మీరు అర్థము చేసుకొన్నారా?**

**సాధారణముగా జవాబు లేదు అనేదే వుండును!**

వీటిని అర్థము చేసుకొనుటకు, మునుపటి వాక్యమును, ఆ వాక్యము చెప్పబడిన పరిస్థితిని మనము పరిశీలింపవలెను.

**9వ వచనములో... ఎవరికి విద్య నేర్చును? ఎవరికి వర్తమానము తెలియజేయును ?**

ఔను! సారాంశము...బైబిలు యొక్క భోధ(విద్య)ను, వర్తమానమును ఎలా చదివి అర్థము చేసుకొనగలము అనే విషయమే.


అంతేకాక, ఈ వాక్యమే బైబిలు తెరచుటకు సహాయపడు **మొదటి బంగారు తాళపుచెవి.**

**ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ...సూత్రము వెంబడి సూత్రము...**

**ఈ మాటలకు అర్థమేమి?**

ఇక్కడ **ఆజ్ఞ అంటే ఉపదేశములు లేక పాఠములను..సూత్రము అంటే వాక్యములను** సూచించును.

తద్వారా ఆజ్ఞలను (ఉపదేశములను) అర్థము చేసుకొనుటకు ఒక క్రమ పద్ధతి ఉన్నదనియు మరియు ఆ ఉపదేశములను వాటికి అదే వాక్యములు క్రమ(సూత్రముల ద్వారా) పద్ధతిలో అమర్చబడియుండుననియు తెలుసుకొనుచున్నాము.



ఆ వాక్యము చివరలో “కొంత ఇచ్చట కొంత అచ్చట” అని వ్రాయబడియుండుట గమనార్హం.

**అనగా పరిశీలనకు అవసరమైన వాక్యములు చెప్పబడియునట్లే "కొంత ఇచ్చట కొంత అచ్చట" బైబిలు నందు చెదరియున్నది.**

ఈ మాట యొక్క అర్థమేమి?

ఉదాహరణకు.. బైబిల్ నందు మరణించని వ్యక్తిని గూర్చి చెప్పబడినది మీకు తెలుసా?

**ఔను, అతని పేరు .....హనోకు**



హనోకును గూర్చి బైబిల్ నందు మూడే వాక్యములతో మాత్రము చెప్పబడి, అవి చెదరియున్నవి. మొదటి వాక్యము **ఆదికాం. 5:24** రెండవది **హెబ్రీ 11:5** మూడవది **యూదా 4**వ వాక్యమున కలదు.




**"కొంత ఇచ్చట కొంత అచ్చట" అను సూత్రము ఇదే!**

**"ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ సూత్రము వెంబడి సూత్రము సూత్రము వెంబడి సూత్రము..."**

**అని ఎందుకు రెండు సార్లు చెప్పబడినది ?**

ఇవి **రెండు సార్లు** ప్రస్తావించుటకు గల కారణము. బైబిల్ అన్వేషణలన్నియు/అధ్యాయనములన్నియు **రెండు గొప్ప భాగములుగా** విభాగింపబడి ఉన్న దేవుని మాటలను కలిగి ఉండవలెనను ఉద్దేశ్యమే. అవే **పాత నిబంధన** మరియు **కొత్త నిబంధన**.

**వాక్యములలో "కొంత ఇచ్చట కొంత అచ్చట" చెదరియుండుటకు గల అవశ్యకత ఏమిటి ?**

**యెషయా 34 :17**

**"అవి రావలెనని ఆయన చీట్లు వేసెను... ఆయన కొలనూలు చేతపట్టుకొని... పంచిపెట్టును."**

ఇక్కడ చీట్లు అనే పదము క్రొత్తదిగా కనబడవచ్చును.

## దేవుడు ఎలాగు తన సత్యములను.. చీట్లు వేయగలడు ?



చీట్లు వేయుట అంటే ఒక కాగితమును పట్టుకొని ముక్కలుగా చించి, చీటిలో సంబంధిత వ్యక్తుల పేర్లు వ్రాసి చీట్లు వేయుట.




ఔను పైన చేపిన విధముగా, **దేవుడు సత్య బోధనలను మరియు ప్రతి ఉపదేశములను చీట్లు వేసి...ముక్కలుగా లేదా సూత్రములుగా లేదా వచనములుగా విభజించియున్నాడు.**

ఔను, దేవుడు తానే సత్యమును సూత్రము వెంబడి సూత్రముగా విభజించి, ఆధారమైన వాక్యములను దాచి, బైబిల్నందున్న 66 పుస్తకములలో చెదరియున్నట్లు చేసియున్నాడు.

## ఇదే సత్యమును తాళము వేసే దైవిక పద్ధతి!!

### దేవుడు సత్యమునకు తాళము వేయుట లేక దాచుటకు గల అవశ్యకత ఏమిటి?

సత్యము **అమూల్యమైనదిగా** వున్నందున, దానిని **అగౌరవపరచకుండునట్లు, తప్పిదముగా ఉపయోగించకుండునట్లు** దేవుడు ఇలా చేశాడు.

ప్రజలు వారి **విలువైన నిధులను** తెరచుటకు కష్టతరముగా నుండు **తాళమువేసి భద్రపరచునప్పుడు**!!

**దేవుని సత్యములు ఇకేంత అమూల్యమైనది?** కాబటి దేవుడు అమూల్యమైన నిధులగు సత్యములను కాపాడుట, సురక్షితముగా ఉంచుట మరి అవశ్యము కదా !

అలాగే బైబిల్ **మూతపెట్టబడినదియు, రహస్య ముద్రవేయబడిన** గ్రంథముగాను వున్నది.

**అలాగైతే దానిని ఎలాగున మనము తెరువగలము ?**

ఈ ప్రశ్నకు జవాబు–

**యెషయా 34 :16**

**"యెహెూవా గ్రంథమును పరిశీలించి చదువుకొనుడి. అందులో ఏదియు లేకయుండదు. దేని జత దాని యొద్ద ఉండక మానదు. నా నోట నుండి వచ్చిన ఆజ్ఞ ఇదే ఆయన నోటి ఊపిరి వాటిని పోగుచేయును."**

ఔను ! ఇక్కడ చదివిన ప్రకారము **వచనములు లేదా సూత్రముల** కోరకు బైబిల్ గ్రంథమందున్న వాక్యములను ఒకడు **పరిశీలించి** ఆశతో చదువుట అవశ్యము.

## ప్రతి వాక్యము దాని జతను కలిగియున్నది.!!

**ఇది దేనికి సూచన ?** ఇక్కడ జత అనే మాటకు అర్థం రెండు వస్తువులను లేదా ఇద్దరిని సూచించుచున్నది, కొన్ని ఉదాహరణలు చూదాం.

ఉదాహరణకు **"స్త్రీ" మరియు "పురుషులను"** ఒక జతగా చూడొచ్చు మరియు ఎలక్ట్రికల్ వైరింగ్‌లో కూడా **"పాజిటివ్" మరియు "నెగటివ్"** వైర్ జతగా చూడొచ్చు.

**అయితే ఇక్కడ చెప్పబడిన జతకు అర్థమేమి?**

అయితే ఇక్కడ చెప్పబడిన జతకు అర్థమేమనగా **ప్రశ్న గల ప్రతి వాక్యమునకు జవాబున్న వాక్యమును** కలిగియున్నదనుట.

ఔను, బైబిల్ నందు **ప్రతి ప్రశ్నకు జవాబు** కలదు!

కాని వాటిని క్రమముగా పరిశీలించి **"తెలుసుకొనుటకు లేదా సమకుర్చుకొనుటకు"** దేవుని ఆత్మ సహకారము అవశ్యముగా వున్నది. **(యోహాను 16:13)**

కాబట్టి బైబిల్ నందు 66 పుస్తకములలో చెదరియున్న వాక్యములతో **క్రమమైన పరిశీలనతో** ఉపదేశములను తెలుసుకొనుట అత్యవసరమగును.

బైబిల్ గ్రంథమును అర్థము చేసుకొనుట కొరకైన **రెండవ "బంగారు తాళపుచెవిని"** చూచుటకు ముందుగా మనమొక వినోదమైన కార్యమును పరిశీలిద్దాం.

## యెషయా 28 : 10, 13

**(పూర్తిగా చదవండి)**

ఇక్కడ చూచిన రెండు వాక్యములలో పదములు ఒకలా వున్నను వాటిలో **గొప్ప వ్యత్యాసముండుట** గమనించదగినది.

**ఇవి దేనిని సూచించుచున్నది ?**

**ఇవి... రెండు విధములైన బైబిల్ పఠనములకు సూచనగా నున్నది!!**

మనము ముందుగా చదివిన ప్రకారము

**యెషయా 28: 10**

**"ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ సూత్రము వెంబడి సూత్రము సూత్రము వెంబడి సూత్రము కొంత ఇచ్చట కొంత అచ్చట చెప్పుచున్నాడని వారనుకొందురు."**

ఇలాంటి బైబిల్ పఠనము మిమ్మును సత్యమును గూర్చిన జ్ఞానమునందు **ముందుకు** నడిపించును.

తర్వాత మనము చదివినపుడు

**యెషయా 28 :13**

**"కావున వారు వెళ్లి వెనుకకు మొగ్గి విరుగబడి చిక్కుబడి పట్టుబడునట్లు ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ సూత్రము వెంబడి సూత్రము సూత్రము వెంబడి సూత్రము కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చును."**

**ఇవి దేనిని సూచించును ?**

ఇలాంటి బైబిల్ పఠనములు మిమ్ములను సత్యమును గూర్చిన జ్ఞానమందు వెనుకకు తీసుకెళ్ళును లేదా సత్యమార్గము నుండి వైదొలగునట్లు చేయును.

ఇక్కడ వాడబడిన మాటలను, వాటి అర్థములను చూశామంటే-

**... వెనుకకు మొగ్గి విరుగబడి చిక్కుబడి పట్టుబడునట్లు...**



ఇది దేనిని సూచిస్తుందంటే **అసత్యమైన ఉపదేశములు, దుర్బోధలు** మరియు **తప్పిదములచే చిక్కుబడుటకు** సూచన.

**సరి, సత్యమును ఎలా తెలుసుకొనగలము? అనే ప్రశ్న మనలో లేస్తున్నది కదా!**

ఈ ప్రశ్నకు జవాబు

**యోహాను 17: 17**

**"...నీ వాక్యము సత్యము."**

ఈ ముఖ్యమైన కార్యమును తెలుసుకొనిన తర్వాత, ఇప్పుడు ...

**బైబిల్‌ను తెలుసుకొనుటకు సరియైన పద్ధతి ఇదే అని మనమెలా తెలుసుకొనగలము ?**

ఔను ! బైబిల్ బోధను **పరిశీలించుట** ద్వారా తెలుసుకొగలము.

**ఔను! బోధనలు వేద గ్రంథమునకు అనుగుణముగా ఉన్నదా?**

ఉదా|| ఒక వాక్యాన్ని పరిశీలించి తెలుసుకొంటాం.

**"ఆత్మ (ప్రాణము - SOUL)లో రక్తమున్నదా ?"**

అనేకుల జవాబు – **లేదనే** మాట!!

కాని, మన ప్రాణమునకు(**SOUL**) రక్తమున్నదిని **మేము బోధిస్తున్నాము!**

ఎందుకంటే బైబిల్ నందు–

**యిర్మీయా 2 :34**

**(కెజెవి ఆంగ్ల బైబిల్ తర్జుమనందు)** ***"Also in thy skirts is found <u>the blood of the souls</u> of the poor innocents :I have not found it by secret search , but upon all these."***

"...నిర్దోషులైన దీనుల <u>ప్రాణ రక్తము</u> నీ బట్ట చెంగుల మీద కనబడుచున్నది."

ఔను ! బైబిల్ పకారముగా **"అందరి ప్రాణములో రక్తమున్నదనే"** బోధిస్తున్నది.

**ఇది మీకు ఆశ్చర్యముగా వున్నదా ?!?!?!**

**మనుష్యుని ఆత్మ (ప్రాణము)** అనే శీర్షికను గూర్చి రాబోయే పాఠ్యాంశములలో మనము లోతుగా నేర్చుకొందాం.

కాబట్టి బైబిల్ తరగతులలో మీరు నేర్చుకొనినవన్నియు లేఖనానుసారముగా నున్నదా ? అనియు, లేఖన వాక్యములు మీ నమ్మకమునకు ఆధారముగా వున్నదా అనియు శోధించుట చాలా ముఖ్యము.



ఎందుకంటే బైబిల్ గ్రంథమే **దుర్బోధ మరియు అసత్య బైబిల్ పాఠనముల** విషయమై జాగ్రత్తపడుడి అని హెచ్చరిస్తున్నది.

ఇప్పుడు బైబిల్ పాఠ్యాంశములో **రెండవ "బంగారు తాళపు"** చెవిని గూర్చి మనము తెలుసుకొందాం.



# బంగారు తాళపుచెవి-2

**2 తిమోతి 2 : 15**

**"దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము."**

**ఈ వాక్యము యొక్క భావమేమి ?**

ఇందులో ఒక మర్మము దాగియున్నది ! మనుష్యులు వ్రాసినపుడు పలువిధములైన రచన సరళిని ఉపయోగిస్తారు.

ఉదాహరణకు : **కవిత్వ సరళి, నాటక సరళి, సంభాషణ సరళి....**

అలాగే, దేవునిచే వ్రాయబడిన బైబిల్ కూడా **మూడు విధములైన భాషాసరళిలో** వ్రాయబడియున్నది. కాబట్టి మనము వాటిని ధ్యానించినపుడు **బైబిల్ వాక్యభాగము ఎలాంటి సరళిలో వ్రాయబడియున్నదో** గుర్తించగలవారైయుండవలెను.

బైబిలులో ఉపయోగించిన మొదటి భాషాసరళి–



## 1. ప్రత్యక్ష భాష

**ఉదాహరణకు : ఆదికాం 1 :1 మత్తయి 1 : 21**

**"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను."**

**"ఆమె యొక కుమారుని కనును, తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అని పేరుపెట్టుదువు."**



బైబిల్ నందు అధికభాగము ఇలాగే **సులభముగా అర్థము చేసుకొనే ప్రత్యక్ష భాషలో** వ్రాయబడియున్నది.కాబట్టి వాటిని అర్థముచేసుకొనుట కష్టతరముగా వుండదు.

కాని బైబిల్ గ్రంథమంతయు ఇలాగే సులభముగా అర్థము చేసుకొనే **ప్రత్యక్ష భాష సరళిలో వ్రాయబడలేదనే** విషయాన్ని మన మనస్సునందుంచుకోవాలి.

ఔను, రెండవదిగా ఉపయోగించబడిన భాషా సరళి–

## 2. ఉపమాన భాష

ఉపమానమంటే చిన్న కథల రూపమున చెప్పుట...వీటిని ప్రత్యక్షముగా కాదు కాని **ఆత్మీయముగా అర్థముచేసుకొనవలెను**.

ఈ సరళిలో ఒక ఆత్మీయార్థము లెదా ప్రత్యేకత దాగియుండును.

వీటిని అర్థము చేసుకొనుటకు ఉపమాన సరళిలో వున్న ఒక ప్రముఖ వాక్యభాగాన్ని శోధించి చూద్దాం.

**లూకా 15 : 4-7**

**(తప్పిపోయిన గొర్రెను గూర్చిన ఉపమానము)**

**"మీలో ఏ మనుష్యునికైనను నూరు గొర్రెలు కలిగియుండగా వాటిలో ఒకటి తప్పిపోయిన యెడల అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయినది దొరుకువరకు దానిని వెదక వెళ్లడా ? అది దొరికినపుడు సంతోషముతో దానిని భుజముమీద వేసికొని యింటికి వచ్చి తన స్నేహితులను పొరుగువారిని పిలిచి - మీరు నాతో కూడ సంతోషించుడి, తప్పిపోయిన గొర్రె దొరికెనని వారితో చెప్పును గదా ! అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటే మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును."**

ఔను ! ఇదొక వ్యక్తి నూతనముగా **బాప్తిస్మము** పొందినపుడు అతనికోసం చదివే ప్రసిద్ధిగాంచిన ఉపమానము. అతడే **"తప్పిపోయిన గొర్రె"** అనికూడా భావించుచున్నారు.

అనేకులు ఈ 7వ వాక్యము ప్రకారముగా, పాపులైన మనుష్యులను గూర్చినదియు, వారి మారుమనస్సును మరియు దేవుని మార్గములో మరల తిరిగి వచ్చుట గూర్చియు చెప్పబడునదిగా భావించుచున్నారు.

సరే ! ఈ వాక్యభాగాన్ని జాగ్రత్తగా పరిశీలిద్దాం.

అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది నీతిమంతుల విషయమై కలుగు సంతోషము కంటే మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును.

**"ఆ ఒక్క గొర్రె పాపులను సూచించిన యెడల, మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతులు ఎవరు ?"**

**భూమియందు అలాంటి నీతిమంతులు అనేకులున్నారా ?**

ఈ విషయాన్ని మరొక వాక్యము ద్వారా చదువుదాం.

**రోమా 3 : 10**

**"నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు..."**

చూశారా ! మానవాళి యొక్క దయనీయ స్థితి ఈ వాక్యములో స్పష్టముగా వ్రాయబడియున్నది.

**అలాగైతే ఆ 99మంది నీతిమంతులు ఎవరు ?**

కాబట్టి ఈ ఉపమానము **ఒకేఒక్క పాపిని** గూర్చి చెప్పబడిన ఉపమానము **కాదు.**

దీని అర్థమును పరిశీలిద్దాం.

యేసు ఇక్కడ 100 గొర్రెలను కలిగియున్న ఒక వ్యక్తిని గూర్చి చెప్పుచున్నాడు.

పూర్వమందు ఒక వ్యక్తి సామంతుడు, ధనికుడు అనేందుకు అతడు కలిగియున్న గొర్రెలు, పశువులు, ఒంటెల ద్వారా లెక్కించబడును.

ఉదా: **అబ్రాహాము, యోబు** మొదలగు అనేకులు



సర్వసృష్టికి సృష్టికర్త మరియు అధిపతియగు యొక్క చిత్రాన్ని ఒక గొర్రెల కాపరిగా **కీర్తన 23 : 1వ** వాక్యము నందు దేవుని గూర్చి చెప్పబడుచున్నది.

**కీర్తన 23 : 1 "యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు.'**

**దేవుని గొర్రె ఎవరిని సూచించుచున్నది?**

**గొర్రెలు** → దేవునికి లోబడే అనేక సృష్టములకు సూచన.

**100 అనే సంఖ్య** → 100 అనే సంఖ్య - దేవుని సృష్టియగు పలురకాల జంతువులు, పక్షులు, చేపలు, పురుగులు, వృక్షజాలములు, దేవదూతలు, కెరూబులు,మనుష్యులు మొ// వాటిని సూచించును.

**మరియు 100 అనే సంఖ్య సృష్టియావత్తును సూచించును.**



ఇప్పుడు దేవుని సృష్టిలో "గొర్రె" అనబడిన - ఒకే జాతి కనబడకపోయెను.

**ఆ తప్పిపోయిన గొర్రెయే మానవ జాతి.**



ఔను, మానవ జాతి మాత్రమే **"పాపము వలన వచ్చు జీతమగు మరణమును"** పొందుకొని దేవుని సన్నిధి నుండి తప్పిపోయిరి! **(రోమా 6 :23)**

**ఇక దేవుడు చేసిన పరిష్కారమేమి ?**

**"తప్పిపోయిన గొర్రెయైన మానవ జాతి"** కనుగొనుటకు తన **అద్వితీయకుమారుని** దేవుడు ఈ లోకమునకు పంపెను. క్రింది వాక్యమును చదువుదాం-

**యోహాను 3 : 6**

**"దేవుడు ఈ లోకమును ఎంతో ప్రేమించెను... తన అద్వితీయ కుమారుని విశ్వసించువాడు... నిత్యజీవం పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."**

ఔను ! రాబోయే తరగతులలో దేవుడు **మానవ జాతి అంతటి** కొరకు ఏర్పాటుచేసిన గొప్ప సంకల్పమును గూర్చిన **రక్షణ ప్రణాళికను** గూర్చి మనము ధ్యానించుదాం.

ఔను ! ముగింపుగా, మానవ జాతి, పాపము నుండియు, మరణశిక్ష నుండియు విడిపించబడి, **నిత్యజీవము** పొందినపుడు పరలోకమందు మిక్కిలి సంతోషము కలుగును.

ఈ ఉపమానమును గూర్చి రాబోయే తరగతులలో మనము స్పష్టముగా తెలుసుకొందాం. అయితే, ఇది ఉపమాన భాషాలో వ్రాయబడినదానిని అర్థము చేసుకొనుటకు ఒక ఉదాహరణ.

ఇప్పుడు మూడవ భాషా సరళికి వెళ్లెదము.

## 3. సూచన భాష

ఇది సూచనలను,.. మొదలగు దానిని ఉపయోగించి, గొప్ప ప్రవచనముల భావమును దాచి చెప్పే భాషా సరళి.

ప్రకటన గ్రంథమంతయు ఇలాంటి సూచనలతో నిండియున్నది. చదువుదాం–

**ప్రకటన 1 : 1**

**“ యేసుక్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత... తన దాసుడైన యోహానుకు వాటిని సూచించెను.”**

ఈ భాషా సరళి బైబిల్ నందు యెహెజ్కేలు, దానియేలు వంటి అనేక పుస్తకాలలో వాడబడియున్నది.

మన చుట్టు వున్న **ప్రకృతి** సంబంధిత కార్యములగు **గాలి, నీరు, కొండలు, పర్వతములు, పట్టణములు, మేఘాలు, చెట్లు, గడ్డి, పచ్చిక, కొమ్ములు, అగ్ని...మొ//** సూచనలు బైబిల్ నందు ప్రస్తావించబడెను. వాటి **అర్థము** కూడా ఇవ్వబడియున్నది.

ఉదా// **మత్తయి 16 : 6 నందు** చెప్పబడిన **“పులిసిన పిండి”**

**దీనికర్థమేమి?** – క్రింద తెలిపిన వాక్యము చదువుదాం.

**మత్తయి 16 : 12**



**“అప్పుడు రొట్టెల పులిసిన పిండిని గూర్చి కాదుగాని పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి బోధను గూర్చియే జాగ్రత్తపడవలెనని ఆయన తమతో చెప్పెనని వారు గ్రహించిరి.”**



ఔను, పరిసయ్యులు, సద్దూకయ్యులు అనువారి బోధ **దుర్బోధ.** ఈ విషయాన్ని గూర్చి

**అపొ.కా 23:8 నందు "సద్దూకయ్యులు పునరుత్థానము లేదనియు, దేవదూతయైనను ఆత్మయైనను లేదనియు చెప్పుదురు."**

**ఔను, మన ప్రభువు చెప్పినట్లే "పులిసిన పిండి"- దుర్బోధ లేదా అబద్ధపు ఉపదేశములను సూచన.**

ఇప్పుడు పూర్తిగా సూచనభాషలో చెప్పబడిన మరొక వాక్యమును చూద్దాం.

**ప్రసంగి 11 :1**

**"నీ ఆహారమును నీళ్లమీద వేయుము చాలాదినములైన తర్వాత అది నీకు కనబడును."**

**ఈ వాక్యమును ప్రత్యక్షముగా మనము అర్థముచేసుకొనగలమా ?**

ఆహారమును నీళ్లమీద వేస్తే కొంత సమయంలో అది కరిగిపోతుంది, ఏది మిగలదు!

అలాగైనప్పుడు **"చాలాదినములైన తరువాత"** అది ఎలా కనబడును?

ఔను, ఇది **సూచన భాషలో** వ్రాయబడిన వాక్యమగును.

ఇందులో చెప్పబడిన 3 సూచనలేవనగా

**1. ఆహారము** **2. నీళ్ళు** **3. చాలా దినములు**

ఆ సూచనల యొక్క అర్థములను తెలుసుకుందాం-

**ఆహారము**

ఇది **దేవుని మాటలకు, ఆత్మీయాహారమునకు** సూచన.

**(యిర్మీయా 15 : 16, మత్తయి 4 : 4)**

**నీళ్ళు**

ఇది **"లోకము"** అను **"విస్తార జనసమూహము, జాతులవారు, భాషలవారగు"** మనుష్యులు. **(ప్రకటన 17 :15)**

**చాలా దినముల తర్వాత**

ఇది భూమిమీద దేవుని రాజ్యము స్థాపింపబడే కాలమును సూచించును. మనము చదువుచున్న ప్రకారము **అప్పుడు ప్రజలందరు** మారుమనస్సు పొంది దేవుని మార్గములో తిరిగెదురు.

**కీర్తనలు 22 : 27,28**

**"భూదిగంత నివాసులందరు జ్ఞపకముచేసికొని యెహోవా తట్టు తిరిగెదరు. అన్యజనుల వంశస్థులందరు నీ సన్నిధిని నమస్కారము చేసెదరు."**

**ఇచ్చట మరొక విషయాన్ని చూశారా ?**

ప్రస్తుతం ఈ వాక్యము ఎలాంటి ఎదురుచూపు లేకుండానే సత్యమును ప్రజల యెదుట సాక్ష్యము చెప్పుటను గూర్చి చెప్పుచున్నది.

**ఇలాగున ఒకరు "సత్యమును సరియైన పద్ధతిలో విభజించి లేదా నిదానించి వివేచించి గుర్తించినప్పుడు", మరియు అది వ్రాయబడిన భాషా సరళిని తెలుసుకొనినప్పుడే సత్యమును పరిపూర్ణముగా అర్థం చేసుకొగలము.**


కాబట్టి సూచన భాషా సరళిలో వ్రాయబడిన వాటిని ప్రత్యక్షముగానో, ప్రత్యక్ష సరళిలో వ్రాయబడిన వాటిని ఉపమాన సరళిలోను **తీసుకొనరాదు.**

ఇప్పుడు **మూడవ "బంగారుమయమైన తాళపుచెవిని"** గూర్చి చూద్దాం.





బైబిల్ అధ్యానమునకు **మూడవ తాళపుచెవి** ఏమనగా ....

ఒక **శీర్షిక** మీద ఇవ్వబడిన అనేక పాఠములను బైబిల్ నందు **"ఇచ్చట కొంచెము అచ్చట కొంచెము"** చెదరగొట్టబడిన వాక్యములను కనుగొని చదువుటయే.



ఉదాహరణకు – **ప్రాణము, రక్షణ, బాప్తిస్మము, సంఘము మొ||** అనేక పాఠములను శీర్షిక లేక అంశము క్రింద ధ్యానించవచ్చును.




దీనికి సంబంధించిన **అన్ని వాక్యములను** ఎలా వెదకి కనుగొనగలము అని మీరు ఆశ్చర్యపడొచ్చు.

**ఔను, నిజముగా ఇది కష్టమే!** కాని ఈ అంత్యదినములలో దేవుని కృప నిజ క్రైస్తవుల మీద ఉన్నదని మనము గ్రహించవలెను.

ఎలాగనగా, నేడు **నిర్ణీత అంశములకు** సంబంధించిన వచనలను కనుగొనుటకు నేడు **నిఘంటువు** (**CONCORDANCES**) బైబిల్ దొరుకుతుంది. అందులో పలురకాల మాటలకు సంబంధించిన అనేక వాక్యములు ఇవ్వబడియున్నది.

అలాంటి వాటిలో నమ్మకమైన రెండు నిఘంటవులు **యంగ్ గారిచే మరియు స్ట్రాంగ్** గారిచే వ్రాయబడియున్నవి. అవి **యంగ్ కంకార్డన్సు (YOUNGS CONCORDANCE) మరియు స్ట్రాంగ్ కంకార్డన్సు(STRONGS CONCORDANCE)**గా పిలువబడుచున్నది.




కాబట్టి బైబిల్‌ను ఆదికాండము నుండి ప్రకటన వరకు **బాహ్యానుసారంగా అధ్యాయము వెంబడి అధ్యాయము చదువుట** ద్వారా మాత్రమే సత్యమును **గ్రహింపలేము**. ఎందుకంటే,

**"ఇచ్చట కొంచెము అచ్చట కొంచెము"ఉన్నది.**

**బైబిల్ నందు అనేక అంశములను ఈ పద్ధతిలో అధ్యాయనము చేసినప్పుడు అది ఉపయోగకరముగా అదేసమయమున ఆశీర్వాదకరముగా ఉండును మరియు దేవుని వాక్యములోని సత్యమును పొందుకొనగలము.**

ఔను, **"మూడు తాళపుచెవులను"** గ్రూర్చి తెలుసుకొనిన తర్వాత ఆఖరిగా **దేవుని మాటలు సూచనలుగా** ఉపయోగించిన పద్ధతులను పరిశీలిద్దాం.

## "అగ్ని - సుత్తె"

ఇక్కడ చెప్పబడిన సుత్తె పెద్ద పెద్ద రాళ్లను సహితమును పగులగొట్టగలది.





### యిర్మీయా 23: 29

**"నా మాట అగ్ని వంటిది కాదా ? బండను బద్దలు చేయు సుత్తెవంటిది కాదా ?"**

ఔను, ఇక్కడ దేవుని మాట **"అగ్నితోను"**, **"సుత్తెతోను"** పోల్చబడియున్నది.

**దీనికర్థమేమి ?**

సామాన్యముగా అగ్ని **దహించునదిగాను, శుద్ధీకరించునదిగాను** ఉపయోగించునది.

లోహములను చూశామంటే అగ్ని వాటిలో నున్న **మాలిన్యమును శుద్ధీకరించును.**
అలాగే అగ్నివంటి దేవుని వాక్యము **పాపమును దహించుననియు, మన హృదయములో నున్న మాలిన్యమును శుద్ధీకరించునదిగాను** వున్నది.

ఇక్కడ చెప్పబడిన సుత్తె **పెద్ద పెద్ద రాళ్లను సహితమును పగులగొట్టగలది.**


ఇలాగే పాపము **వలనను, స్వార్థముచేతను** కఠినమైన హృదయమును పగులగొట్టగల గొప్ప **సుత్తెలాంటిది** దేవుని మాటలు.

మనము చూడనున్న మరొక సూచన

## "వెలుగు"

### కీర్తన 119 : 105

**"నీ వాక్యములు నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నది. "**



ఇచ్చట దేవుని మాటలు **వెలుగుతో** పోల్చబడియున్నది.

**దీనికర్థమేమి ?**

ఈ సూచన గూర్చి స్పష్టముగా తెలుసుకోవాలంటే మనము క్రింద నున్న వాక్యమును చదవాలి.

**యెషయా 60 : 2**

**"చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది, కటిక చీకటి జనములను కమ్ముచున్నది. యెహోవా మహిమ నీ మీద కనబడుచున్నది."**

ఔను, ఇది **అక్షరాలంకరణముగా** చెప్పబడిన చీకటి కాక **సూచన భాష** సరళిలో చెప్పబడిన **చీకటి.**

సర్వభూమిని అందులోని మనుష్యులందరిని **"చీకటి"** కమ్ముకొన్నది. ఇక్కడ "చీకటి" యొక్క అర్థము తెలుసుకొవలంటే ముందుగా **"వెలుగు"** యొక్క సూచన భాష అర్థమును తెలుసుకొనవలెను.

ఔను, దేవుని వాక్యానుసారముగా **"వెలుగు"** అనగా సత్యము. **(యోహాను 17 : 17)**

**అలాగైతే చీకటి అంటే అసత్యమే...**

**చీకటి(అసత్యము)తో నిండిన భూమి(లోకము) మీద దేవుని మాటలే వెలుగు (సత్యము).**

తర్వాత మనమిక చూడనున్న సూచన...

**"ఖడ్గము"**



**ఎఫెసీయులకు 6 : 17**

**"దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి."**

ఔను, ఇచ్చట దేవుని వాక్యము **ఖడ్గముతో** పోల్చి చెప్పబడియున్నది.

సధరణముగా ఖడ్గము యుధం చేయుటకు ఉపయోగపడే ఆయుధము, అయితే ఇందులో **ఆత్మీయార్థము** దాగియున్నది.

దేవుని వాక్యమనే ఖడ్గము **కీడు మరియు దుష్టత్వమును ఎదిరించి పోరాడుటకు** ఉపయోగపడే ఖడ్గమగును. దీనిని గూర్చి

**హెబ్రీయులకు 4 : 12**

**"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా వుండి,..."**

ఇక్కడ రెండంచులు వాడిగలిగియుండుట...**చెప్పువారికి మరియు వినువారికి** దేవుని సత్య వాక్యము ఎలా **ప్రభావితం** చేస్తుందనుటకు సూచనగా వున్నది.
ఆఖరిగా మనము వేరొక సూచనను గూర్చి చూద్దాం.

## ఆహారము

**ద్వితీ.కాం 8 : 3**

**"ఆహారము వలననే గాక యెహోవా మాట వలన నరులు బ్రదుకుదురు."**




ఔను, **దేవుని మాటలు ఆహారము(రొట్టె)కు** సూచనగా వున్నది.

ఔను! అది మనవాళి ముందుకు సాగి **అవగాహనను** పొందునప్పుడు...వారి "జీవనముకు" మరియు "ఎదుగుదలకు" వాక్యము ఆత్మీక అహారము...**నిత్యజీవము** పొందుకొనుటకు కూడా అధారము ఇదియే.

**2 తిమోతి 3 : 16,17**

**"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతి యందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది."**

**ఔను, దైవ సేవలో....అన్ని రాకముల్లైన సత్య విషయులో సరియైన మరియు పరిపూర్ణ జ్ఞానం కలిగి ఉందవలెను.**





అంతేకాక, దేవుని పిల్లలు దేవుని మాటల విషయమై విశేషమైన అక్కర కలిగియుండాలి మరియు సత్యమును సరియైన పద్ధతిలో అధ్యాయనము చేసి దేవునికి ఆత్మీకముగా ఎదిగినవారిగా ఉండవలెను.


**ఈ బాటలో నేడు మనము మొదటి మెట్టు .... పెట్టియున్నాము.**

**దేవుని కృప అందరికి తోడైయుండును గాక !**

**ఆమెన్! ఆమెన్!**



For Private Circulation Only




NOT FOR SALE

For more Subjects contact: 9244208043, 9701462845.  E-mail: selva_1874@yahoo.co.in